
ఈవారం కథ



# డిబేట్

◆ లోగిశ లక్ష్మీనాయుడు ◆

## మీరు శృంగార కథ రాయలేరు. ఛాలెంజ్

## ఉలిక్కి పడి చూశాను.

### మునిపంట పెదవి నొక్కుతూ... నన్ను క్రీగంటా చూస్తూ చూపుల్లో తమకాన్ని నింపుకొని... నవ్వుతూ ఎదురుగా... దివ్య!

నా సామాజిక స్పృహ కథలు చదువుతూ... నిశితంగా విమర్శిస్తూ... ఇప్పుడిప్పుడే నా ఆలోచనల్లో చోటు చేసుకుంటున్న మా ప్రక్కింటమ్మాయి దివ్య. అంతో ఇంతో సాహిత్య జ్ఞానంతో పాటు అడపా దడపా రచనలు చేసే అలవాటు ఉండడంతో దివ్యకి నా సాన్నిహిత్యంలో కాస్తా చనువు పెరిగింది.

"నా 'సరసతి' నీకేం తెలుసనీ..." చురకంటిస్తూ అన్నాను.

"కొందర్ని పట్టి చూడక్కర్లేదు. తట్టి చూస్తే చాలు..." అంది.

"సరే అయితే... తర్వాత నే రాయబోయేది శృంగార కథే... అందులో నువ్వే హీరోయిన్..." అన్నాను.

నవ్వుకుంటా తుళ్ళుకుంటూ వెళ్ళిపోయింది.

దివ్య... నిజం చెప్పాలంటే దివ్యలో అందం కంటే ఆకర్షణే ఎక్కువ. సోగకళ్ళు... మత్తుని కలిగించే పెదవులు... కరెక్ట్ సైజుల స్ట్రక్చర్‌తో ఎవరినైనా ఇట్టే ఆకర్షించే అవయమ సంపద దివ్యది.

కొంత మందిని చూస్తే మొదటి చూపులో ఆరాధనా భావం కలిగితే, కొంతమందిని చూస్తే 'సెక్సీ భావం' కలుగుతుంది. నాకు దివ్యని చూస్తే రెండోదే కలుగుతుంది.

ఎప్పటి నుండో అందీ అందకుండా తప్పించుకు తిరుగుతుంది. ఒక్కసారైనా దివ్యతో 'ఆ అనుభవం' పొందాలని నా మనసు ఎన్నాళ్ళగానో తహ తహ లాడుతోంది. అయితే దివ్య దొరికినట్టే దొరికి చేజారిపోతుంది.

ఓ రోజు... శ్రీమతి ఊళ్ళో లేనప్పుడు... మామూలుగానే నేను వంట గదిలో సామాన్లతో కుస్తీ పడుతుంటే వచ్చింది.

"బాగుంది... రచయిత గారు కథలతోటే కాకుండా... సామాన్లతోనూ కుస్తీ పడతారన్న మాట..." అంది జడ చేతిలోకి తీసుకుంటూ.

"దివ్యా... నేను పెళ్ళి చూపుల్లో చాలా పొరపాటు చేశాననిపిస్తుంది..." అన్నాను.

"ఏం పాపం?" అంది గడ్డం నొక్కుకుంటూ...

"ఏం వుందీ... ఎంచక్కా ఇద్దరు ముగ్గురు చెల్లెళ్ళున్న అమ్మాయిని చేసుకుంటే.. వంట బాధ... ఒంటి బాధ... రెండూ ఉండవు కదా..." అన్నాను.

"ఓహో... అలాగా... ఇప్పుడు మాత్రమేం? అంది ఓరకంట నన్ను చూస్తూ... అంతే... నా మెదడుకి షాక్ కొట్టినట్టయింది... అంత తెగింపు, చొరవ చూపిస్తున్న దివ్య మీద నాకు కోరిక లావాలా పొంగింది.

"ఏదీ... ఇలా వచ్చి కాస్తా కాఫీ చేసిస్తావా?" అన్నాను అక్కడే ఉన్న కుర్చీకి చేరగిలబడుతూ.

దివ్య గబగబా కొంగు బొడ్లో దోపుకుని వచ్చి కాఫీ చేయసాగింది. కాఫీ చేస్తున్నంత సేపు నేను దివ్యనే గమనించసాగాను.

నలుపు తెలుపు కాని చామన ఛాయతో... ఎత్తయిన వక్ష సంపదతో... ఎంతటి వాడి చేతనైనా... ఆఖరికి "సన్యాసి" చేతనైనా సంసారం చేయించగల ఆడతనం దివ్య సొత్తు.

ఆమెను ఒంటరిగా... ఆ గదిలో అలా

## ఈవారం కథ

చూసేసరికి నాలో పురుషాహంకారం బుసలు కొట్టింది. వెనుకగా వెళ్ళి ఆమె కటి ప్రదేశం మీద చేయి వేసి నొక్కాను.

ఒక్కసారిగా వెనుదిరిగి... నా కళ్ళల్లోకి సూటిగా చూసి చప్పున తల దించేసుకుంది. ఆమె ముఖాన్ని చేతిలోకి తీసుకుని పెదవుల్ని నా పెదవులతో బంధించి... నునుపైన ఆ వక్ష ద్వయాన్ని... నా వక్షానికేసి అదుముకున్నాను.

ఆమె నన్నని... నాజూకైన పొట్ట నా ఉదర భాగంతో ఒరుసుకుని ఇద్దరిలోను వెచ్చని ఆవిర్లు మొదలయ్యాయి. నా చేతులు ఆమె వీపు భాగం నుండి... పిరుదుల మీదికి దిగి గట్టిగా నొక్కి వదిలాయి. దివ్య చేతులు అప్రయత్నంగా నా తలను తన గుండెల మీదికి చేర్చుకున్నాయి.

అలా కొన్ని క్షణాలు గడిచాయి.

ఆ అనుభవంతో... అప్పటి వరకు ఇద్దరిలో ఉన్న భయం గమ్మత్తుగా మాయమైంది. అప్పటి నుండి దివ్య నా దగ్గర చాలా ఫ్రీగా ఉంటుంది. ఎప్పటికైనా అవకాశం రాకపోతుందా? అని ఎదురు చూస్తున్నాను.

ఇన్నాళ్ళకి 'శృంగారకథ' ఛాలెంజ్ ద్వారా నా కోరిక తీర్చుకునే అవకాశం వచ్చింది. ఈ అవకాశాన్ని ఎలాగైనా ఉపయోగించుకోవాలని నాలో నేనే గట్టిగా నిర్ణయించుకున్నాను.





## రోజాకు పెరిగిన క్రేజు

లక్కీస్టార్ రోజా అతి తక్కువ సమయంలోనే బిజీ హీరోయిన్ అయ్యింది. చిరంజీవి, నాగార్జున, బాలకృష్ణ సరసన నటించింది. రోజాకు మాస్ ఫాలోయింగ్ విపరీతంగా పెరిగిందని ఇటీవల ఒక సంఘటనతో రుజువయ్యింది. సెల్వమణి దర్శకత్వంలో రోజా స్వయంగా నిర్మిస్తున్న 'సమరం' చిత్రం కోసం రోజా మీద సోలో ఫైట్స్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ ఫైట్స్‌ను హైదరాబాద్‌లో రద్దీగా ఉండే పంజగుట్టలోని రోడ్డుమీద చిత్రీకరించడం ప్రారంభమైంది. రోజా, ఫైటర్స్ ఉన్నారు. ఈలోపు షూటింగ్ జరుగుతున్న విషయం తెలిసి రోజాను చూసేందుకు ప్రజలు తండోపతండాలుగా రావడం మొదలయ్యి, క్షణ క్షణానికి ప్రజలు విపరీతంగా పెరిగిపోవడంతో వారిని అదుపు చేయడం అసాధ్యం అవడంతో షూటింగ్ క్యాన్సల్ చేసి మరునాడు తెల్లవారు జామున మూడు గంటల నుంచే చిత్రీకరించారు. రోజాకు రోజు రోజు ప్రేక్షకుల్లో పెరుగుతున్న ఆధరణకు ఇదే నిదర్శనం.

\- నారాయణరాజు.

## ఈవారం కథ

ఆ రోజు సాయంకాలం... నేను వరండాలో కూర్చుని రాసుకుంటున్నాను. దివ్య వచ్చి...

"ఏవండోయ్ రచయిత గారూ? కథ ఎంతవరకొచ్చింది?" అంది.

"దివ్యా... ఏ ఛాలెంజ్‌కైనా 'బెట్' లేకపోతే అందంగా ఉండదు. ఏదైనా బెట్ కట్టు... గెలవకపోతే ఒట్టు..." అన్నాను.

"మీ ఇష్టం... నేను దేనికైనా రెడీ! ఎటొచ్చీ... మీరు ఓడిపోతే ఎలాగా?... అని ఆలోచిస్తున్నాను..." అంది.

"నువ్వేం అలాంటి బెంగ పెట్టుకోనక్కర్లేదు. నేను గెలుస్తాను.. చెప్పు!" అన్నాను.

"కథ అచ్చయితే.. మీతో తెలుగు సిన్మాకి వస్తాను!" చెప్పింది.

"అంత శిక్ష నేను భరించలేను కానీ... మీ అక్క... ఐ మీన్ నా శ్రీమతి వూళ్ళోలేనప్పుడు ఆ 'లోటు' తీర్చాలి!" అన్నాను.

నిమగ్నుమయ్యాను.

దివ్యకి నాకు పరిచయమైనప్పట్నించ మా ఇద్దరి మధ్య జరిగిన సన్నివేశాల్ని పూస గుచ్చినట్టు వివరిస్తూ కథ రాసాను. ముగింపు దగ్గర కొచ్చేసరికి ఎలా చెయ్యాలా అని ఆలోచించసాగాను.

మధ్య మధ్యలో దివ్య వచ్చి రాసిన కాగితాన్ని చూస్తూ సరియైన సలహాలివ్వ సాగింది. మొత్తం మీద ఎలాగైతేనేం కథ తయారైంది. దివ్య చెప్పిన ముగింపు సరిపోవడంతో అలానే పోస్టు చేసేసాను.

కథ అచ్చయితే ఫర్వాలేదు... దివ్యతో సుఖం పంచుకోవచ్చు... ఒకవేళ అచ్చవ్వకపోతే... ఐమీన్ ఓడిపోతే... దివ్య గెలిచినట్టే కదా... అప్పుడేం చేస్తుంది?

ఇలా ఆలోచనల్లో ఉండగానె ఓ రోజు దివ్య వచ్చింది.

▼▼▼▼▼▼▼▼▼

## దివ్య చేతులు అప్రయత్నంగా నా తలను తన గుండెల మీదకు చేర్చుకున్నాయి

▲▲▲▲▲▲▲▲▲

"కష్టమే... అక్కయ్య అప్పడాల కర్ర బీరువాలో పెట్టి తాళం వేసేస్తుందేమో?" అంది కళ్ళు తిప్పుతూ.

దెబ్బ తిన్నాను. దివ్యని మాటల్లో గెలవడం కష్టం. అందుకే డైరెక్ట్‌గా విషయంలోకి వచ్చేస్తూ...

"చూడు దివ్యా... కథ అచ్చయితే నువ్వు నాకు ఒంటి సుఖం అందించాలి" అన్నాను.

"ఒకవేళ తి.ట.. అయితే?" అంది బొటన వేలు కిందికి దింపి.

"నేను నీకు అందిస్తాను" అన్నాను కన్ను గీటుతూ.

"ఛీ.. మీ మగవాళ్ళు ఒట్టి స్వార్థపరులు" బుంగ మూతి పెడుతూ అంది.

"అంటే... పందెంకి ఒప్పుకున్నట్టే కదా!" అడిగాను.

"చెప్పను... మీరు ఓడిపోయిన తర్వాత చెప్తాను" అంది.

"చూద్దాం... నేను ఓడినప్పుడు కదా!" అని కథ గురించి ఆలోచించడంలో

అప్పుడే తలారా స్నానం చేసి... కురులు గాలికి అల్లల్లాడుతుంటే పట్టు పరికిణీ.... వోణీ... జాకెట్టులో పదహారేళ్ళ యవ్వనాన్ని మోయలేక మోస్తు వచ్చింది.

ఆమె బిగువులు జాకెట్టులో ఇమడలేక ఏ క్షణాన్నైనా బయటికి దూకడానికి సిద్ధంగా ఉన్న సిపాయిల్లా ఉన్నాయి. మెత్తని పొట్ట మీద నా చూపులు గుచ్చుకున్నట్టున్నాయ్... వెంటనే ఉదర భాగాన్ని వోణీతో కప్పేసుకుంది. అలా దివ్యని చూస్తుంటే... నాకు వాళ్ళక్క నవ్య గుర్తొచ్చింది.

అప్పట్లో నవ్యకి నేను ట్యూషన్ చెప్పేటప్పుడు దివ్య చిన్నది. మా ఇద్దరి మధ్య ఉత్తరాలు చేరవేసేది.

నవ్యకి కథల పిచ్చి ఉండడంతో నా వలలో సులభంగానే పడింది. అయితే నవ్యకి సామాజిక స్పృహ కథలంటే వల్ల మాలిన అభిమానం. అందులో నాది అందె వేసిన చెయ్యి అవడం వలన నన్ను పిచ్చిగా ప్రేమించేది.

అప్పట్లో నిరుద్యోగం... ఇంట్లో దారిద్ర్యం

అన్నీ కలిసి నవ్యని నా నుండి దూరం చేసాయి. ఇప్పటికీ దివ్యలో నవ్యని చూసుకుంటూ... ఆమె పొందులో... నవ్యతో పొందలేని సుఖాల్ని పొందాలనుకునే తరుణంలో... దివ్య ఇలాంటి పరీక్ష పెట్టింది. ఎప్పుడూ సామాజిక స్పృహ కథలే తప్ప సరస శృంగార కథలు రాయని నా చేత... అటువంటి కథ రాయించింది ఏదైనా స్త్రీకే చెల్లు..

రోజూలానే ఓ సాయంత్రం... వస్తూనే...

"మీరే గెలిచారు" అంది.

ఉలిక్కిపడి చూసాను. ఎదురుగా... దివ్య చేతిలో నా అడ్రసున్న కార్డు... అందుకుని చూసాను.

ఆర్యా! మీ శృంగార కథ "ది బెట్" ప్రచురణకు స్వీకరించామని తెలియజేయటానికి సంతోషిస్తున్నాము. వీలు వెంట మా పత్రికలో ప్రచురించగలం. దీనిపై ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదని మనవి.

అసాధ్యం. ఆయన కలంలో సామాజిక స్పృహాలోలానే... ఆయన మనసంతా నేనే ఆక్రమించి ఉన్నాను.

అవకాశం లేక మేం పెళ్ళి చేసుకోలేదుగాని... మా శరీరాలు వేరైనా మనసులు ఒక్కటే... మీ బావగారు నన్ను ఎంత అపురూపంగా చూసుకుంటున్నా... ఇప్పటికీ సారథిని ఎంత పిచ్చిగా ప్రేమిస్తున్నానో నీకు తెలియని విషయం కాదు. ఆయన కూడా అంతే... తప్పక కాపురం చేస్తున్న ప్రతిక్షణం ఆయన తలపుల్లో నేనే మెదులుతానన్నది నగ్నసత్యం. కాబట్టి నువ్వు ఓడిపోవాలని మనస్ఫూర్తిగా ఆశిస్తూ...

మీ అక్క
నవ్య!

ఉత్తరం పూర్తి చేసిన నాకు తల భూమిలోకి దిగిపోయింది. దివ్య నవ్వుతూ చెప్పింది.

"చూసారా సారథి గారూ... అసలు పందెం

▼▼▼▼▼▼▼▼▼

## ఆమెను ఆ గదిలో అలా చూసే సరికి నాలో పురుషాహం కారం బుసలు కొట్టింది

▲▲▲▲▲▲▲▲▲

క్రింద ఎడిటర్ గారి సంతకం ఉంది.

'యురేకా!" అని అరవాలనిపించింది.

ఆ క్షణం... హిమాలయాలెక్కినంత ఆనందం కలిగింది. దివ్యతో పొందు వూహించుకుంటే... నా మనసంతా అనిర్వచనీయమైన ఆనందంతో నిండిపోతోంది.

"దివ్యా... ఓటమి అంగీకరించడానికి రెడీగా ఉండు..." అన్నాను కన్నుగీటుతు.

"ఓ... తప్పకుండా... ఇది కూడాకాస్త చదివి తర్వాత గెలుపెవరిదో మీరే నిర్ణయించండి..." అంది. తన చేతిలోని ఉత్తరాన్నిస్తూ...

నేను విస్మయంగా చూసాను. అది నాకు పరిచయమున్న దస్తూరే. నిజమే... అది నవ్యది.

ఆతృతగా విప్పి చదవసాగాను.

"ప్రియమైన దివ్యా... నీ ఉత్తరం అందింది. సారథి గురించి నువ్వు రాసిందంతా చదివాను. ఆయన చేత 'శృంగార కథ' రాయిస్తానన్నావ్... అది నీతరం కాదు... ఆయన కలం నిండా సామాజిక స్పృహ పరవళ్ళు తొక్కుతుంది.

నీ వలలో వేసుకుంటానన్నావ్.... అదికూడా

మీతో కాదు... మా అక్కతో... మగాళ్ళని నమ్మకూడదని నేనంటే... అక్కడక్కడ మీలాంటి మహానుభావులుంటారని మా అక్క నాతో వాదించింది. మీలోని మరో 'మగాడ్ని బయటికి తెస్తానని... మా అక్కతో 'ఛాలెంజ్ చేసాను.

మీతో పందెం కట్టి గెలిపించాను. అయినా మీతో ఓటమి ఓటమి కాదు. ఓ అయిదు నిముషాలు కళ్ళు మూసుకుంటే మీ కోరిక తీరిపోతుంది. కానీ... మా అక్కతో గెలుపే గెలుపు. మూసుకున్న మా అక్క కళ్ళు తెరిపించడానికి మీ ముందు కళ్ళు మూసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను..."

దివ్య అలా అనే సరికి నా నవనాడులు కృంగిపోయాయి. సూటిగా దివ్య కళ్ళల్లోకి చూడలేక ముఖం దించుకుని...

"దివ్యా... నన్ను క్షమించవూ?" అన్నాను.

ఆ తర్వాత ఎన్నడూ సరస శృంగార కథలు రాయడానికి ప్రయత్నించలేదు.

## రజనీకాంత్ చిత్రానికి కమల్‌హాసన్ డిస్ట్రిబ్యూటర్

ఇటీవల తమిళనాడులో చిత్ర ప్రముఖులందరూ కలిసి నటీనటులను తమ పారితోషికాలను తగ్గించుకొమ్మని కోరడానికి ఒక సభను ఏర్పాటు చేశారు. దానికి తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ కూడా హాజరయ్యారు. దక్షిణ భారతంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే రజనీకాంత్‌ను పారితోషికం తగ్గించుకొమ్మని కోరారు. దాంతో ఆయనకు ఆవేశం వచ్చి నాలుగు మాటలు మాట్లాడి సభ నుంచి వాకౌట్ చేశారు. రజనీ ప్రవర్తన నచ్చని డిస్ట్రిబ్యూటర్స్, ఆయన నటించిన చిత్రాలను ఎవరూ కొనకూడదని, విడుదల చేయకూడదని తీర్మానించారు. దీంతో రజనీ తోటి నటుడు కమల్‌హాసన్ ముందుకొచ్చి రజనీకాంత్ నటించిన తాజా చిత్రాన్ని విడుదల చేయాలని సంకల్పించారు. రజనీకాంత్ వెనుకే నటీనటులు, అభిమానులు నిలిచారు. రజనీ మరోసారి సూపర్‌స్టార్‌నని నిరూపించాడు.

- నారాయణరాజు.

